రమణేశ్వరంలోని శివలింగానికి అభిషేకం చేస్తున్న ఆర్డీఓ అమరేందర్ దంపతులు

రమణేశ్వరంలో ప్రత్యేక పూజలు

భువనగిరి కలెక్టరేట్, జనవరి 8 : మండలంలోని నాగిరెడ్డిపల్లి పరిధిలోని శివశక్తి అనుగ్రహ మహాపీఠం రమణేశ్వరంలో సోమవారం భువనగిరి ఆర్డీఓ అమరేందర్ దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. బంగారు శివలింగానికి పంచామృతాలతో అభిషేకం చేశారు. అనంతరం అర్చకులు వారికి తీర్థ ప్రసాదాలను అందజేశారు.

సబ్బండ వర్గాల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

- ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య
- లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ

యాదగిరిగుట్టలో లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి చెక్కులను అందిస్తున్న ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య

యాదగిరిగుట్ట, జనవరి 8 : సబ్బండ వర్గాల సంక్షేమమే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తున్నదని ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య అన్నారు. సోమవారం యాదగిరిగుట్ట పట్టణంలోని తాసీల్దార్ కార్యాలయంలో ఏర్పాటు కార్యక్రమంలో 54 మంది లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి చెక్కులను ఆయన పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ చీర శ్రీశైలం, మున్సిపల్ చైర్పర్సన్ ఎరుకల సుధ, జడ్పీటీసీ తోటకూరి అనూరాధ, సర్పంచులు భాస్కర్, బీమగాని రాములు, మొగిలిపాక తిరుమలారమేశ్, తాసీల్దార్ వెంకటేశ్వర్లు, డిప్యూటీ తాసీల్దార్ నర్సింహారావు పాల్గొన్నారు.

మంత్రి కోమటిరెడ్డికి పరామర్శ... హైదరాబాద్‌లోని యశోద దవాఖానలో చికిత్స పొందుతున్న రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డిని ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య సోమవారం పరామర్శించారు. ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట యాదగిరిగుట్ట ఎంపీపీ చీర శ్రీశైలం ఉన్నారు.

రాజాపేట : మండల కేంద్రంలోని తాసీల్దార్ కార్యాలయంలో మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 22 మందికి కల్యాణలక్ష్మి చెక్కులను ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఆలేరు మార్కెట్ కమిటీ చైర్పర్సన్ మోత్కుపల్లి జ్యోతీ ప్రవీణ్, ఎంపీపీ గోపగాని బాలమణీయాదగిరిగౌడ్, జడ్పీటీసీ చామకూర గోపాల్‌గౌడ్, తాసీల్దార్ దామోదర్, ఆలేరు మార్కెట్ కమిటీ మాజీ చైర్పర్సన్ కాలే సుమలతాఉప్పలయ్య, మాజీ జడ్పీటీసీ నాగిర్తి రాజిరెడ్డి, ఎంపీటీసీ దాచేపల్లి రాజు, సర్పంచులు ఆడెపు ఈశ్వర మ్మాశ్రీశైలం, గుంటి మధుసూదన్‌రెడ్డి, గాడిపల్లి శ్రవన్‌కుమార్ నాయకులు పాల్గొన్నారు.

తుర్కపల్లి : మండల కేంద్రంలోని తాసీల్దార్ కార్యాలయంలో సోమవారం 37 మంది లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి చెక్కులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో జడ్పీ వైస్ చైర్మన్ ధనావత్ బీకునాయక్, ఎంపీపీ బూక్యా సుశీలారవీందర్, స్థానిక సర్పంచ్ పడాల వని తాశ్రీనివాస్, తాసీల్దార్ దేశ్యా, ఎంపీడీఓ ఉమాదేవి, సర్పంచుల ఫోరం మండలాధ్యక్ష, ఉపాధ్యక్షులు పోగుల ఆంజనేయులు, నామసాని సత్యనారాయణ, మల్లేశం, ఎంపీటీసీల ఫోరం మండలాధ్యక్షుడు పలుగుల నవీన్‌కుమార్ పాల్గొన్నారు.

నేడు కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ

ఆత్మకూరు(ఎం), జనవరి 8 : మండలానికి చెందిన 37 మంది లబ్ధిదారులకు మంగళవారం మండల కేంద్రంలోని కల్యాణ మండపంలో కల్యాణలక్ష్మి చెక్కులను పంపిణీ చేయనున్నట్లు ఇన్‌చార్జి తాసీల్దార్ జలకుమారి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య హాజరవుతారని, సకాలంలో రావాలని కోరారు.



మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకు వినతిపత్రం అందిస్తున్న పద్మశాలి యువజన సంఘం ప్రతినిధులు

చేనేత రుణమాఫీ చేయాలి

- మంత్రి తుమ్మలకు పద్మశాలి యువజన సంఘం ప్రతినిధుల వినతి

భూదాన్‌పోచంపల్లి, జనవరి 8 : చేనేత కార్మికులకు రుణమాఫీ చేయాలని పద్మశాలి యువజన సంఘం ప్రతినిధులు సోమవారం హైదరాబాద్‌లో రాష్ట్ర చేనేత జౌళీ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావును కలిసి వినతిపత్రం అందజేశారు. చేనేత సహకార సంఘాలకు ఎన్నికలు నిర్వహించి, సంఘాల బలోపేతానికి కృషి చేయాలని కోరారు. భూదాన్‌పోచంపల్లి హ్యాండ్లూమ్ పార్కును టెస్కో ద్వారా రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు చేసిందని, కార్మికులకు ఉపాధి కల్పించే దిశగా చర్యలు చేపట్టాలన్నారు. పోచంపల్లి ఇక్కత్ డిజైన్లను డూప్లికేట్ తయారు చేయకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. చేనేత సహకార, సహకారేతర సంఘాల్లో కోట్లాది రూపాయల చేనేత వస్త్ర నిల్వలు పేరుకుపోయాయని, ప్రభుత్వం కొనుగోలు చేయాలని, చేనేత కార్మికుల బోర్డును ఏర్పాటు చేసి రూ.1000 కోట్లను కేటాయించాలని కోరారు.

జాన్‌పహాడ్ ఉర్సు నిర్వహణపై సమీక్షిస్తున్న సూర్యాపేట కలెక్టర్ ఎస్.వెంకట్రావ్

25 నుంచి జాన్‌పహాడ్ ఉర్సు

- ఉర్సుకు తగిన ఏర్పాట్లు చేయాలి
- కలెక్టర్ ఎస్.వెంకట్రావ్

సూర్యాపేట, జనవరి 8 : ఈ నెల 25 నుంచి పాలకవీడు మండలం జాన్‌పహాడ్ లో ఉర్సు ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలని, అందుకు తగిన ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ ఎస్.వెంకట్రావ్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ ప్రియాంకతో కలిసి ఉర్సు ఉత్సవాలపై సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. 25 నుంచి 28 వరకు ఉత్సవాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఉర్సుకు వచ్చే భక్తులకు ఇబ్బందులు కలుగకుండా చూడాలన్నారు. భక్తుల రద్దీని దృష్టిలో పెట్టుకొని ఆ దిశగా ఏర్పాట్లు చేయాలన్నారు. ఉర్సు నిర్వహణకు హుజూర్‌నగర్ ఆర్డీఓ జగదీశ్వర్‌రెడ్డి నోడల్ అధికారిగా వ్యవహరిస్తారని తెలిపారు. దర్గా ఆవరణలో పనులు వేగంగా పూర్తి చేయాలన్నారు. పార్కింగ్, తాగునీరు, విద్యుత్, మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. తాత్కాలిక మరుగుదొడ్లను నిర్మించాలని సూచించారు. భక్తులకు సరిపడా బస్సులను నడుపాలని ఆర్టీసీ అధికారులను ఆదేశించారు. ఇతర జిల్లాల నుంచి పెద్ద ఎత్తున భక్తులు రానున్నందున వారికి అసౌకర్యం కలుగకుండా అన్ని శాఖలు సమన్వయంతో ఉర్సును విజయవంతంగా నిర్వహించాలన్నారు. సమావేశంలో అదనపు ఎస్పీ నాగేశ్వర్‌రావు, జడ్పీ సీఈఓ సురేశ్‌కుమార్, డీపీఓ యాదయ్య, ఇతర అధికారులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ ఆలేరు నియోజకవర్గ సమావేశాన్ని విజయవంతం చేయాలి

- పార్టీ మండల సెక్రటరీ జనరల్ రాంనర్సయ్య



సమావేశంలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ మండల సెక్రటరీ జనరల్ రాంనర్సయ్య

ఆలేరు రూరల్, జనవరి 8 : యాదగిరిగుట్ట మండలంలోని వంగపల్లిలో గల లక్ష్మీనరసింహస్వామి ఫంక్షన్‌హాల్‌లో మంగళవారం నిర్వహించే బీఆర్ఎస్ ఆలేరు నియోజకవర్గస్థాయి విస్తృత సమావేశాన్ని విజయవంతం చేయాలని ఆ పార్టీ మండల సెక్రటరీ జనరల్ రచ్చ రాంనర్సయ్య అన్నారు. సోమవారం మండలంలోని శారాజీపేటలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రాబోయే పార్లమెంట్, స్థానిక ఎన్నికల్లో అనుసరించాల్సిన విధివిధానాలపై డీసీసీబీ చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డి పలు సూచనలు చేయనున్నందున బీఆర్ఎస్ నాయకులు ప్రజాప్రతినిధులు, అనుబంధ విభాగాల నాయకులు హాజరుకావాలని కోరారు. సమావేశంలో ఉప సర్పంచ్ కంతి మహేందర్, మొరిగాడి అశోక్ పాల్గొన్నారు.

తుర్కపల్లి : యాదగిరిగుట్ట మండలం వంగపల్లిలో జరిగే స్థాయి బీఆర్ఎస్ విస్తృత సమావేశాన్ని విజయవంతం చేయాలని ఆ పార్టీ మండలాధ్యక్షుడు పిన్నపురెడ్డి నరేందర్ రెడ్డి పిలుపునిచ్చారు. సోమవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ సమావేశానికి మాజీ ప్రభుత్వ విప్ గొంగిడి సునీత, డీసీసీబీ చైర్మన్లు గొంగిడి మహేందర్‌రెడ్డి హాజరుకానున్నట్లు తెలిపారు.

నల్లగొండ కలెక్టర్‌గా బాధ్యతలు చేపట్టిన హరిచందన

కలెక్టర్ హరిచందన

నల్లగొండ ప్రతినిధి, జనవరి8(నమస్తే తెలంగాణ) : నల్లగొండ జిల్లా నూతన కలెక్టర్‌గా దాసరి హరిచందన(2010) సోమవారం కలెక్టరేట్‌లోని తన చాంబర్‌లో బాధ్యతలు చేపట్టారు. జిల్లా కలెక్టర్‌గా పనిచేస్తున్న ఆర్‌వీ కర్ణన్‌ను గత నెల 17న ప్రభుత్వం వైద్యారోగ్య శాఖ డైరెక్టర్‌గా బదిలీ చేసిన విషయం తెలిసిందే. అప్పటి నుంచి స్థానిక సంస్థల అదనపు కలెక్టర్‌గా ఉన్న హేమంత్ కేశవ్ పాటిల్(2019) ఇన్‌చార్జి కలెక్టర్‌గా వ్యవహరిస్తున్నారు. సోమవారం హేమంత్ కేశవ్ పాటిల్ నుంచి కలెక్టర్‌గా దాసరి హరిచందన బాధ్యతలు స్వీకరించారు. హరిచందన ఇప్పటివరకు ఆయూష్ కమిషనర్ బాధ్యతలతో పాటు డైరెక్టర్ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ అండ్ ప్రజావాణి స్టేట్ నోడల్ ఆఫీసర్‌గా పనిచేస్తుండగా ఈ నెల 3న జిల్లా కలెక్టర్‌గా బదిలీ అయ్యారు. సోమవారం మధ్యాహ్నం జిల్లా కలెక్టరేట్‌కు చేరుకున్న హరిచందనకు కలెక్టరేట్ అధికారులు స్వాగతం పలికారు. అనంతరం నేరుగా తన చాంబర్‌కు చేరుకొని కలెక్టర్‌గా అధికారికంగా బాధ్యతలు చేపట్టారు. బాధ్యతలు స్వీకరించిన అనంతరం జిల్లా ఎస్పీ చందనాదీప్తి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్, అదనపు కలెక్టర్(రెవెన్యూ) జె.శ్రీనివాస్, వివిధ శాఖల అధికారులు శుభాకాంక్షలు తెలిపారు.

అయోధ్య రాముడి అక్షింతల ఊరేగింపు

చౌటుప్పల్‌లో అక్షింతలను ఊరేగిస్తున్న భక్తులు

చౌటుప్పల్, జనవరి 8 : చౌటుప్పల్ పట్టణంలో సోమవారం అయోధ్య రాముడి అక్షింతలను ఊరేగించారు. ఇంటింటికీ తిరిగి అక్షింతలను పంపిణీ చేశారు. అనంతరం స్థానిక రామాలయంలో పూజలు నిర్వహించారు.

ఆత్మకూరు(ఎం) : మండలంలోని తుక్కాపురం, రహీంఖాన్‌పేట, కొరటికల్, మొరిపిరాలలో అయోధ్య రాముడి అక్షింతలను ఇంటింటికీ పంపిణీ చేశారు. సర్పంచులు రాజు, వెంకటమ్మ, సత్తయ్యగౌడ్ పాల్గొన్నారు.

శిక్షణలో మాట్లాడుతున్న ఎంఈఓ శ్రీధర్

విద్యార్థుల్లో అభ్యసనా సామర్థ్యాలు పెంపొందించాలి

- ఎంఈఓ శ్రీధర్

వలిగొండ, జనవరి 8 : విద్యార్థుల్లో అభ్యసనా సామర్థ్యాలు పెరిగేలా బోధన చేయాలని మండల విద్యాధికారి వేపూరి శ్రీధర్ ఉపాధ్యాయులకు సూచించారు. సోమవారం మండల కేంద్రంలోని వేంకటేశ్వర జడ్పీహెచ్ ఎస్‌లో నిర్వహించిన ప్రాథమిక స్థాయి స్కూల్ కాంప్లెక్స్ శిక్షణ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. విద్యార్థులకు పీరియడ్ ప్రణాళిక, వర్క్స్ బుక్స్ అనుసంధానంగా అభ్యాసన చేయిస్తే ఉత్తమ ఫలితాలు సాధించవచ్చన్నారు. కార్యక్రమంలో జిల్లా పరిశీలకుడు చొల్లేటి శ్రవణ్‌కుమార్, నోడల్ అధికారి భాస్కర్, ఆనంద్, లక్ష్మారెడ్డి, నరేందర్‌రెడ్డి, కుమారస్వామి పాల్గొన్నారు.

ముగిసిన అంతర్ కళాశాలల క్రికెట్ పోటీలు

విజేతగా నిలిచిన ముస్కు మధుసూదన్‌రెడ్డి వ్యాయామ కళాశాల విద్యార్థులు

చౌటుప్పల్, జనవరి 8 : చౌటుప్పల్ మున్సిపాలిటీపరిధిలోని తంగడపల్లి ముస్కు మధుసూదన్‌రెడ్డి వ్యాయామ కళాశాలలో నిర్వహిస్తున్న మహాత్మాగాంధీ విశ్వవిద్యాలయపరిధిలోని అంతర్ కళాశాలల క్రికెట్ పోటీలు సోమవారం ముగిశాయి. ఫైనల్ మ్యాచ్‌లో స్థానిక ముస్కు మధుసూదన్‌రెడ్డి వ్యాయామ కళాశాల విద్యార్థులు గెలుపొందారు. మహాత్మాగాంధీ యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ కామర్స్ అండ్ బిజినెస్ మేనేజ్‌మెంట్ విద్యార్థులు ద్వితీయ స్థానంలో నిలిచారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా విశ్రాంత అసిస్టెంట్ కమిషనర్ ఐఆర్ఎస్ సిహెచ్.సుధాకర్‌రెడ్డి హాజరై విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ఎంజీయూ ఇంటర్ కాలేజీ టోర్నమెంట్ సెక్రటరీ శ్రీనివాస్‌రెడ్డి, టోర్నమెంట్ అబ్జర్వర్ మురళి, వ్యాయామ కళాశాల వైస్ చైర్మన్ పెసరు శ్రీనివాస్ రెడ్డి, ఆర్గనైజింగ్ సెక్రటరీ సత్యనారాయణరాజు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

- కేంద్రప్రభుత్వ గ్రామీణాభివృద్ధి శాఖ సంయుక్త కార్యదర్శి నవీన్ కుమార్ షా

ప్రతిజ్ఞ చేయిస్తున్న కేంద్ర ప్రభుత్వ గ్రామీణాభివృద్ధి శాఖ సంయుక్త కార్యదర్శి నవీన్ కుమార్ షా

బీబీనగర్, జనవరి 8 : కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కేంద్ర ప్రభుత్వ గ్రామీణాభివృద్ధి శాఖ సంయుక్త కార్యదర్శి నవీన్ కుమార్ షా అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని పంచాయతీ కార్యాలయ ఆవరణలో స్వయం సహాయక సంఘాల మహిళలు, వ్యాపారస్తులకు వికసిత్ భారత్ సంకల్ప యాత్రపై అవగాహన కల్పించారు. 2047 నాటికి అభివృద్ధి చెందిన స్వావలంభన దేశంగా తీర్చిదిద్దడంలో కృషి చేస్తామన్నారు. ఆయుష్మాన్ భారత్, ఉజ్జ్వల, జన ధన్ యోజన, సురక్ష బీమా యోజన, జీవనజ్యోతి బీమా యోజన, ముద్ర యోజన, జాతీయ గ్రామీణ జీవనోపాధి పథకాలతో లబ్ధిపొందిన వారి గురించి వివరించారు. అనంతరం ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో ఎంపీపీ యర్కల సుధాకర్‌గౌడ్, జడ్పీటీసీ గోలి ప్రణీ తాపింగళ్‌రెడ్డి, లీడ్ బ్యాంక్ మేనేజర్ శ్రీరామ కృష్ణ, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి నాగిరెడ్డి, ఎంపీడీఓ శ్రీవాణి, ఏపీజీవీబీ మేనేజర్ శంకర్‌రెడ్డి, ఎంపీఓ స్వాతి, మెడికల్ ఆఫీసర్ యాదగిరి పాల్గొన్నారు.

PUBLIC NOTICE

It is hereby informed to all The General public is hereby informed that my client Sri Emmadisetty Shrawan kumar S/o E.Chandra Mohan, Aged: 53 years, OCC: Business, R/o: H.No. 1-1-274/1 street no 1 Chikkadpally Hyderabad- 500020, Have entered into Agreement of Sale with REPRESENTED BY AGREEMENT HOLDER: - 1.TATI RAMESH S/O JANARDHAN, AGED ABOUT 36 YEARS, 2.DILLI MALLA REDDY S/O BAL REDDY, aged about 45 years, 3.PEETLA ANJANEYULU S/O VENKATAIAH aged about 36 years, All Are resident of GOLNEPALLI VILLAGE, Valigonda mandal BHONGIR District Holding the Agreement of sale with Absolute owner NUNE ROJA W/O VENKATESHWARLU, AGED ABOUT 48 YEARS, OCCUPATION: HOUSE WIFE, H.NO.3-23, NAGARAM VILLAGE, VALIGONDA MANDAL, YADADRI BHONGIR DIST, AADHAR NO: 7225 8613 4486, in respect of below schedule property and paid substantial sale consideration of the above owners. Now, my client is intends to get execute the sale deed from the said owner & Represented Agreement Holder in respect of the schedule property.

Hence, If any person having any claims, objections, interest, lien, title or any sort of right over the property shall contact the undersigned within (7) days from the date of this notice with all authenticate documents pertaining to the above said property, failing which my client shall proceed for the registration of sale deed and any claims received thereafter will be deemed to have been waived and shall not bind upon my client.

SCHEDULE OF PROPERTY

All that piece and parcel of open land bearing ad measuring 10 guntas (1210 sq.yrds) survey no 263/7/1 Pass book Nmbr T30150220608 KATHA NO: 972, Situated at Nagaram village, Valigonda mandal, Yadadri Bhongir dist. BOUNDARIES AS FOLLOWS North:Vendors land, South: Nagaram to Choutuppal 100 feet road, East: Agriculture land of Jitta Sathalah, West: 30 feet Road

Sd/- J. GOVARDHAN REDDY, Advocate
#104, Monte Cristo Apartments, Vayupuri, Sainikpuri, Secunderabad-500094.
Ph.No: 8008596119

PUBLIC NOTICE

It is hereby informed to all the General public that my client Sri Kottam Krishna Reddy, S/o. Late K. Venkat Reddy, Aged: 52 years, Occ: Business, R/o: H.No. 2-3-422/1, Plot No. 4/2, Road No. 4, Sri Sal Nagar Colony, L.B Nagar, R.R Dist, Hyderabad-500068, Telangana State, Have entered into Agreement of Sale with REPRESENTED BY AGREEMENT HOLDER: - 1. TATI RAMESH S/O JANARDHAN, AGED ABOUT 36 YEARS, 2.DILLI MALLA REDDY S/O BAL REDDY, aged about 45 years, 3.PEETLA ANJANEYULU S/O VENKATAIAH aged about 36 years, All Are resident of GOLNEPALLI VILLAGE, Valigonda mandal BHONGIR District Holding the Agreement of sale with Absolute owner NUNE ROJA W/O VENKATESHWARLU, AGED ABOUT 48 YEARS, OCCUPATION: HOUSE WIFE, H.NO.3-23, NAGARAM VILLAGE, VALIGONDA MANDAL, YADADRI BHONGIR DIST, AADHAR NO: 7225 8613 4486, in respect of below schedule property and paid substantial sale consideration of the above owners. Now, my client is intends to get execute the sale deed from the said owner & Represented Agreement Holder in respect of the schedule property.

Hence, If any person having any claims, objections, interest, lien, title or any sort of right over the property shall contact the undersigned within (7) days from the date of this notice with all authenticate documents pertaining to the above said property, failing which my client shall proceed for the registration of sale deed and any claims received thereafter will be deemed to have been waived and shall not bind upon my client.

SCHEDULE OF PROPERTY

All that piece and parcel of open land bearing ad measuring 9.25 Gunta survey no 263/7/1 Pass book Nmbr T30150220608 KATHA NO: 972, Situated at nagaram village, valigonda mandal, yadadri bhongir dist BOUNDARIES AS FOLLOWS North : Vendors land, South: Nagaram to Choutuppal 100 feet road, East: 30 feet Road, West: Nune Raghu.

Sd/- J. GOVARDHAN REDDY, Advocate
#104, Monte Cristo Apartments, Vayupuri, Sainikpuri, Secunderabad-500094.
Ph.No: 8008596119

ఆన్‌లైన్ నమోదు ప్రక్రియను పరిశీలిస్తున్న ఎంపీడీఓ నిరంజన్‌వళి, ఎంపీఓ పద్మావతి

17 వరకు ప్రజా పాలన దరఖాస్తుల ఆన్‌లైన్ పూర్తిచేయాలి

ఆత్మకూరు(ఎం), జనవరి 8 : ప్రజాపాలన దరఖాస్తుల ఆన్‌లైన్ నమోదు ప్రక్రియను ఈనెల 17వరకు పూర్తి చేయాలని ఎంపీడీఓ నిరంజన్‌వళి, ఎంపీఓ పద్మావతి కంప్యూటర్ ఆపరేటర్లకు సూచించారు. సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఆన్‌లైన్ నమోదు ప్రక్రియను వారు పరిశీలించి మాట్లాడారు. మండలంలోని గ్రామాల నుంచి మొత్తం 10,749 దరఖాస్తులు వచ్చినట్లు తెలిపారు.

క్యాలెండర్ ఆవిష్కరణ

భూదాన్‌పోచంపల్లి, జనవరి 8 : పట్టణంలోని మార్కండేశ్వరస్వామి ఆలయంలో పద్మశాలి మహాజన సంఘం ఆధ్వర్యంలో సోమవారం క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు సీత శ్రీరాములు, ఉపాధ్యక్షుడు భోగ నర్సింహ, ప్రతినిధులు భారత బాల రత్నం, గుండు పాండు, గంజి అంజయ్య, వనం మల్లేశం, సంగం చంద్రయ్య, కడవేరు వెంకటేశం, బోగ చంద్రశేఖర్, మంగళపల్లి రాజారమేశ్, రుద్ర శ్రీశైలం, సురపల్లి శ్రీనివాస్, రుద్ర పాండుపంతులు, రుద్ర వెంకటయ్య, కడవేరు చంద్రశేఖర్, కటకం తుకారాం, రుద్ర చెన్నకేశవులు, భారత భూషణం, గుండు బాలనర్సింహ, ప్రసాద్ పంతులు, మాడూరి సిద్ధయ్య పాల్గొన్నారు.

క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న పద్మశాలి మహాజన సంఘం ప్రతినిధులు

అంతర్రాష్ట్ర గంజాయి స్మగ్లర్ల అరెస్టు

- 336 కిలోల గంజాయి, డీసీఎం, మూడు సెల్‌ఫోన్ల స్వాధీనం
- వివరాలు వెల్లడించిన నల్లగొండ ఎస్పీ చందనా దీప్తి

విలేకరుల సమావేశంలో నిందితుల వివరాలు వెల్లడిస్తున్న నల్లగొండ ఎస్పీ చందనా దీప్తి

నీలగిరి, జనవరి 8 : అక్రమంగా గంజాయి రవాణా చేస్తున్న నలుగురు అంతర్రాష్ట్ర స్మగ్లర్లను అరెస్టు చేసి వారి నుంచి డీసీఎం, మూడు సెల్‌ఫోన్లు, సుమారు 84 లక్షల విలువైన 336 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నట్లు నల్లగొండ ఎస్పీ చందనా దీప్తి తెలిపారు. సోమవారం నల్లగొండలోని తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ.. మాదక ద్రవ్యాల నిర్మూలనే లక్ష్యంగా నిరంతర నిఘాలో భాగంగా సోమవారం తెల్లవారుజామున విశ్వసనీయ సమాచారం మేరకు నాగార్జునసాగర్‌లో విజయపురి పోలీస్ స్టేషన్ ఎస్ఐ సంపత్ తన సిబ్బందితో కలిసి ఆంధ్రా-తెలంగాణ సరిహద్దు చెక్‌పోస్ట్ వద్ద తనిఖీలు చేపట్టారన్నారు. ఈక్రమంలో ఒక డీసీఎం(MH 24 AU 5425)లో కూరగాయల ట్రేలతో రావడంతో అనుమానం వచ్చి వాహనాన్ని నిలిపివేయగా, అందులోని వ్యక్తులు పారిపోయేందుకు ప్రయత్నించినట్లు తెలిపారు. వారిని పట్టుకుని విచారణ చేయగా మహారాష్ట్రకు చెందిన జ్ఞానోబా అమోల్ ఘోరే, సంగమేశ్వర సదా శివ జంగనే, ఖయ్యూమ్ ఇషాకే, కర్ణాటకకు చెందిన గణపతి బసవరాజ్ సోనాల్‌గా గుర్తించినట్లు తెలిపారు. డ్రైవర్‌గా పనిచేసే జ్ఞానోబా అమోల్ ఘోరేకు నిజామాబాద్‌కు చెందిన గంజాయి వ్యాపారి జయపాల్‌తో పరిచయం ఏర్పడిందని, ఈ క్రమంలో డబ్బులకు అశపడ్డ ఘోరే విజయనగరం నుంచి గంజాయి తీసుకొని మహారాష్ట్రలో అమ్మించేందుకు రూ.లక్ష డీల్ కుదుర్చుకుని తన పాత స్నేహితులైన ముగ్గురితో కలిసి రెండ్రోజుల క్రితం విజయనగరం వెళ్లి పోలీసులకు అనుమానం రాకుండా ఉండేందుకు కూరగాయల లోడ్‌గా మార్చుకుని మధ్యలో గంజాయి ప్యాకెట్లను పెట్టినట్లు తెలిపారు. వీరు వరంగల్ మీదుగా వస్తే పట్టుబడుతామని గ్రహించి మాచర్ల మీదుగా వస్తుండగా అనుమానంతో డీసీఎంను తనిఖీ చేశారన్నారు. అందులో బ్రౌన్ కలర్ టేపు చుట్టి ఉన్న 168 ప్యాకెట్లను(సుమారు 336 కిలోల గంజాయి)స్వాధీనం చేసుకొని వారిపై కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు. జయపాల్ అనే వ్యక్తి పరారీలో ఉన్నాడని, అతన్ని కూడా త్వరలోనే పట్టుకుంటామని చెప్పారు.

జాతీయ స్థాయి సాఫ్ట్‌బాల్ పోటీలకు జడ్పీహెచ్ఎస్ విద్యార్థి

జశ్వంత్

రాజాపేట, జనవరి 8 : నిర్మల్‌లోని ఎన్‌టీఆర్ మినీ స్టేడియంలో జరిగిన అండర్-17 స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ సాఫ్ట్‌బాల్ రాష్ట్ర స్థాయి పోటీల్లో బొందుగుల జడ్పీహెచ్ ఎస్ విద్యార్థి బాల్ద జశ్వంత్ ప్రతిభ కనబరిచి జాతీయ స్థాయి పోటీలకు ఎంపికయ్యాడు. ఈ నెల 10 నుంచి 15 వరకు రాజస్థాన్ రాష్ట్రంలోని బికనీర్‌లో జరిగే జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొననున్నాడు. జశ్వంత్‌ను పాఠశాల ప్రధానోపాధ్యాయుడు అప్రన్ జానీషేక్, వ్యాయామ ఉపాధ్యాయుడు మధు అభినందించారు.

రైలు కిందపడి వ్యక్తి ఆత్మహత్య

రామన్నపేట, జనవరి 8 : రామన్నపేటలో సోమవారం రైలు కిందపడి వ్యక్తి ఆత్మహత్య చేసుకున్నాడు. రైల్వే పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. రామన్నపేటకు చెందిన బొడ్డు శ్రీరాములు(55) మేస్త్రీ పని చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. ఆదివారం మద్యం తాగిన శ్రీరాములును కుటుంబ సభ్యులు మందలించడంతో ఇంటి నుంచి వెళ్లి తిరిగి రాలేదు. సోమవారం రామన్నపేట-వలిగొండ మధ్య రైల్వే ట్రాక్‌పై మృతదేహం కనిపించగా.. స్థానికుల సహాయంతో శ్రీరాములు మృతదేహంగా గుర్తించారు. ఆత్మహత్య చేసుకొని ఉంటాడని పోలీసులు భావిస్తున్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ సాలకమ్మ తెలిపారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
NAMASTHE TELANGANA CLASSIFIEDS

FLAT FOR SALE

★HAYATHNAGAR: Walkable Distance, Vijayawada Highway, Beside Bus Stop, Sup. Luxurious 3 BHK Flats, Ready to move, 2 side 30' Rd. Ph: 9247326642 / 9849801477.
NT-314488

వధువు కావలెను

అమ్మాయి కావలెను. 1వ కోమట్ల అబ్బాయి 35Y. M.Sc., M.Ed. జూ॥, డిగ్రి కాలేజీ ప్రైవేట్ లెక్చరర్, 20 వేలు, ఆస్థి 30 లక్షలు, నల్లగొండ. 9121325068.
NLG-

WANTED

★ప్రముఖ సంస్థ హాలియా నందు పని చేయుటకు పారిశుద్ధ్య కార్మికులు మరియు హెల్పర్స్ వెంటనే కావలెను. హాలియా ప్రాంతం వారికి అధిక ప్రాధాన్యత ఇవ్వబడును. Ph: 7675910480.
NT-319652

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ సంబంధం ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్